విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 09 మే 2025   8 పేజీలు

పొగాకు రైతులకు అండగా ప్రభుత్వం

వేలం కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పొగాకు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలులోని త్రోవగుంటలో గల పొగాకు వేలంకేంద్రంను సందర్శించి జరుగుతున్న వేలం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పొగాకు రైతుల వద్ద నుండి పొగాకు కొనుగోలు విధానాన్ని పరిశీలించి పొగాకు బోర్డు ఆర్ఎం, వేలం నిర్వహణ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పొగాకు పంట వేసారు, ఎకరాకు ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కౌలు, కూలీ రేట్లు పెరగడం జరిగిందని, గిట్టుబాటు ధరలు లేక పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని, పొగాకుకు మంచి డిమాండ్ ఉన్నప్పటికీ రైతుల నుంచి కొనుగోలు చేయడం లేదని, రైతులు తెచ్చిన బేళ్లను నోబిడ్ చేయకుండా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని పొగాకు రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా పొగాకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి తులసి, ఒంగోలు రూరల్ తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టర్ వెంకటమురళి సేవలను ప్రశంసించిన గవర్నర్

విశాలాంధ్ర - బాపట్ల : రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి బాపట్లలో చేపడుతున్న సేవలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రశంసించారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లాను అగ్రగామిగా నిలిపినందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ కలెక్టర్ జె.వెంకట మురళికి అవార్డు, పతకాన్ని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు. గురువారం ఏపీ రాజభవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి అవార్డును మిగతా 2లో ...

20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి 2లో..

• కార్డెన్ సెర్చ్ పేరుతో పోలీసుల అత్యుత్సాహం

6లో

కార్డెన్ సెర్చ్ పేరుతో పోలీసులు సాక్షి దినపత్రిక సంపాదకుడు ఆర్.ధనంజయరెడ్డి ఇంటిలో తనిఖీలు చేసిన తీరును ఏపీడబ్ల్యూజే ఖండించింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్, ఏపీడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షులు మాధవరెడ్డి, యూనియన్ నాయకులు పోలీసుల తీరును తప్పుపట్టారు. గురువారంఅంబేద్కర్ భవనం నుండి కలెక్టర్ వరకు ర్యాలీ చేపట్టి జిల్లా ఎస్పీని, డీఆర్ఓను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

-విశాలాంధ్ర, ఒంగోలు :

విద్వేషాలు రెచ్చగొడితే జైలుకే..

- సోషల్ మీడియాలో అనాలోచితంగా పోస్టులు పెట్టొద్దు
- గ్రూపుల్లో వచ్చే మెసేజ్‌లకు అడ్మిన్‌లదే బాధ్యత
- సామాజిక మాధ్యమాలపై సైబర్‌సెల్ నిరంతరం నిఘా
- ఎస్పీ తుషార్‌డూడి వెల్లడి

విశాలాంధ్ర - బాపట్ల : సామాజిక మాధ్యమాలలో విద్వేషాలు రెచ్చగొట్టేలా వదంతులను వ్యాపింప చేస్తే జైలు శిక్ష తప్పదని ఎస్పీ తుషార్‌డూడి హెచ్చరించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను, డీపీఓలోని వివిధ విభాగాలను గురువారం తనిఖీ చేశారు. సోషల్ మీడియా, సైబర్ సెల్ విభాగాలను పరిశీలించి రెచ్చగొట్టే విధంగా వార్తలను సోషల్ మీడియా వేదికగా వ్యాపింప చేసే వారిని వేగవంతంగా గుర్తించాలని సోషల్ మీడియా సెల్ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సామాజిక మాధ్యమాన్ని, గ్రూపులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేసే వారిని గుర్తించి మిగతా 2లో ...

కార్మికులను బానిసలుగా మార్చొద్దు

- లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి
- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు పి.నాగాంజనేయులు డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 20న కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు పి.నాగాంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం కార్మిక సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి గుమ్మడి నాగమల్లేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. నాగాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని వచ్చిందని ఈ లేబర్ కోడ్‌లు అమలు జరిగితే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోవడంతో పాటు సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును, యాజమాన్యంతో జీతభత్యాలు మాట్లాడుకునే హక్కును కోల్పోతామని యాజమాన్యానికి నచ్చితే ఉద్యోగం నచ్చక పోతే తొలగించే విధంగా చట్టాలలో మార్పులు మోడీ తీసుకువచ్చారని నాగాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మే 20 దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని నాగాంజనేయులు కోరారు. సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ లేబర్ కోడ్ లు అమల్లోకి వేస్తే చట్టాలు వర్తించే కార్మికులు చట్టాలు వర్తించని కార్మికులందరూ బానిసత్వంలోకి నెట్టబడుతారన్నారు. మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మోడీ అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని బాలాజీ పిలుపునిచ్చారు. తొలుత ఇటీవల మృతి చెందిన ఏఎన్ఎం కోటేశ్వరమ్మకు మిగతా 2లో ...

సీపీఐ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండల సీపీఐ నూతన కమిటీ కార్యదర్శిగా మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులుగా నక్కా తిరుపతయ్య, వై.వెంకట శివయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 2 వేల కోట్లు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. టి-5 కాలువను పుల్లలచెరువు మండలం చిన్న కండలేరు వరకు పొడిగించుటకు కావలసిన నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. యర్రగొండపాలెం పరిసర ప్రాంతంలో విస్తారంగా పండ్లతోటలు ఉన్నాయి కావున జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరారు. యర్రగొండపాలెం నుండి పుల్లలచెరువు, యర్రగొండపాలెం నుండి త్రిపురాంతకం కు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ, ఆలయ శిఖర ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన మన గుండం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఉత్సవంలు ముగిశాయి. గురువారం స్వామివారిని ప్రతిష్టాచార్యులు మంత్రోచ్చారణ నడుమ ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఆలయంలో ప్రతిష్ట చేశారు. ఆలయ, కలశ శిఖర ప్రతిష్టలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యా హ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

ప్రశంసించిన గవర్నర్

(మొదటిపేజీ తరువాయి)

అందుకున్నారు. గడిచిన ఏడాది కాలంలో బాపట్ల జిల్లాలో 1,200 మందిని రెడ్ క్రాస్ సభ్యులుగా చేర్పించారు. జిల్లాకు రూ.12 లక్షలు సొమ్మును సభ్యత్వ నమోదుతో రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థిక వనరులను పెంచారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల కృష్ణానది వరద విపత్తు సమయంలోనూ బాపట్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ముందస్తు ప్రణాళికతో జాగ్రత్త చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. ఆ సమయంలో ప్రజలకు విశేషంగా సేవలందించినందుకు జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ భట్టు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను బానిసలుగా మార్చొద్దు

(మొదటిపేజీ తరువాయి)

సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు బి. కుసుమ కుమారి, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి. శ్రీమన్నారాయణ, అల్యూమినియం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె. వెంకటరమణ, మహిళా సమాఖ్య కన్వీనర్ క్రాప జయమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కాగిత శ్రీనివాసరావు, అధ్యక్షులు కొలుసు నరేష్, మార్కెటింగ్ యార్డు ముఠా నాయకులు సమ్మెట శ్రీనివాసరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు యార్లగడ్డ కనకదుర్గా, గుడూరు అనూష, పరుచూరి పద్మావతి, తులసి, మున్సిపల్ యూనియన్ నాయకులు వేణు, శివరామకృష్ణ,పండ్ల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు చిప్పల వీరరాఘవయ్య, పూల వ్యాపారుల సంఘం నాయకులు జి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : గ్రామీణ హర్తల్ పేరుతో మే 20 తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్ఎస్పీ కాలనీలోని సీపీఐ కార్యాలయంలో గురువారం రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతంగం, కార్మికులు, ఉద్యోగులు అందరు కలసి పెద్దఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధమౌతున్నారన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాల స్థాయిలో సమ్మె చేయడానికి తగిన ఏర్పాట్లు, సమావేశాలను జరుపుతున్నాయన్నారు. ఇప్పటికే కార్మికులు అనేక సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 కోడ్ ల రూపంలో తయారు చేసి కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 కోడ్లు కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించేవిదంగా ఉన్నాయన్నారు. 4 కోడ్లు అమలైతే కార్మికులు జీవితాంతం ఒకరి దగ్గర పని చేసే పద్ధతి ఏర్పడుతుందని అన్నారు. కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను తీసుకొచ్చే పరిస్థితి దీని ద్వారా కార్మికులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. అందువలన వాటికి వ్యతిరేకంగా ఇవాళ అన్ని వర్గాల ప్రజలు సమ్మెకు సిద్ధమౌతున్నారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా రైతంగం ఉద్యమ పోరాటాలు చేసి 3 నల్ల చట్టాలను వెనుకకు కొడితే, వాటిని రద్దు చేస్తామని చెప్పిన ప్రధాన మంత్రి వాటిని రద్దు చేయకుండా వాటిని తిరగతోడి మరో విధంగా వాటిని తయారు చేసి రైతుల పై రుద్దలని చూస్తున్నారని ఆయన అన్నారు. 4 కోడ్లను రద్దు చేయడమే సమ్మెలో మా ప్రధాన డిమాండ్ అన్నారు. ఇవాళ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనందు వలన రైతుల ఆత్మ హత్యలు పెరిగిపోయాయని,వారిని ఆదుకొనేందుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. 60 సంవత్సరాలు దాటినా ప్రతి రైతుకు 10 వేల రూపాయల చొప్పున పెన్షన్‌ను అమలు చేయాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ప్రతి కార్మికునికి కనీసం 26 వేల వేతనాన్ని అమలు అయ్యేలా సమ్మెలో ప్రధాన డిమాండ్‌గా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నియోజక వర్గ నాయకులు దేవేండ్ల శ్రీనివాసులు, మండల కార్యదర్శి బాణాల రామయ్య,కో అప్సన్ సభ్యులు బేగం, తిరమలయ్య, యోగయ్య మరికొందరు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ఎంపీడీవో పరిశీలన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నందు జరుగుచున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీ పనులను గురువారం ఎంపీడీవో డి.సురేష్ బాబు పరిశీలించారు. ఉపాధి హామీ పనుల కూలీలకు రోజుకు 307 రూపాయలు వేతనం తగ్గకుండా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు ఎన్ఆర్ఈజీఎస్ మండల ఏపీఓ. వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విద్యాభివృద్ధి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రతి ఒక్క విద్యార్థి పుస్తక పఠనం చేస్తే తేలికగా విద్యాభివృద్ధి చెందునని పోలేరమ్మ ఆలయ అర్చకులు పి.శివరామకృష్ణ పేర్కొన్నారు. సంతనూతలపాడు లోని గ్రంథాలయములో గురువారం జరుగుతున్న విద్యార్థుల వేసవి శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులకు కథలు చెప్పించడం, వినిపించడం చేపట్టారు. గ్రంథాలయాల్లో గల పుస్తకాలను చదివితే ముఖ్యం గా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించ గలరని అర్చకులు శివరామకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రంథ పాలకులు కే సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

వధూవరులను ఆశీర్వదించిన 'కదిరి'

విశాలాంధ్ర-కనిగిరి : పట్టణానికి చెందిన విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ యేలం వెంకటయ్య కుమారుడు యాదగిరీష్, భానుశ్రీల వివాహ వేడుక గురువారం కనిగిరిలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రైవేటు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణం, నంద్యాల - ఒంగోలు రోడ్డులోని పద్మావతి గార్డెన్స్‌లో గుండ్రెడ్డిపల్లె గ్రామానికి చెందిన దూదేకుల చంటిగారి చిన్న షరీఫ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డిని పరామర్శించిన కదిరి బాబురావు

విశాలాంధ్ర-కనిగిరి : పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు గురువారం కనిగిరిలోని కొత్తూరులో వెంకటరెడ్డి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వింగ్ వైసీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మనేని సుజాత, మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, రాముర్రెడ్డి, ముత్యాల ప్రతాప్ తదితరులు ఉన్నారు.

విద్వేషాలు రెచ్చగొడితే జైలుకే..

(మొదటిపేజీ తరువాయి)

వారి పూర్తి స్థాయి వివరాలను సేకరించి సంబంధిత స్టేషన్ ఎస్. హెచ్.ఓ ద్వారా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీపీఓలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. డీపీఓలో పోలీస్ అధికారులకు సిబ్బంది యొక్క జీతభత్యాలు, టీఏలు, ఇంక్రిమెంట్ లు, ప్రమోషన్లు మొదలైన ఫైల్స్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. సర్వీస్ బుక్కులు ఇతర అన్ని రకాల రిజిస్టర్స్ అప్ టు డేట్‌గా ఉంచాలన్నారు. పోలీసు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన రిప్లైలను త్వరితగతిన పంపించాలన్నారు. పోలీస్ సిబ్బందికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సోషల్ మీడియా మాధ్యమాలపై సైబర్ సెల్, సోషల్ మీడియా పోలీసులతో నిరంతర నిఘా ఉంచామన్నారు. సోషల్ మీడియా వేదికగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాపింప చేసినా, ఆడియో, వీడియోల రూపంలో సందేశాలను పోస్ట్ చేసినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా అని నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే పోస్ట్ చేయాలని సూచించారు. ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్ట్ చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్, నిర్వాహకులు వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లేనియెడల గ్రూప్ అడ్మిన్లు, నిర్వాహకులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయకుమార్, ఐటీ కోర్ ఎస్సై నాయబ్ రసూల్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సాయం అందచేత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాలలో కురిసిన భారీ వర్షానికి తోడు ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో పిడుగులు పడటంతో కొన్ని మూగ జీవులు మృత్యు వాత పడ్డాయి. చీరాల మండలం పాత చీరాల కొత్తపాలెంలో పిట్టు పోతు రాజు అనే రైతు రెండు ఎద్దులపై పిడుగు పడి చనిపోగా రూ.80,000 పాత చీరాల కొత్తపాలెంలో నాయుడు మనోహర్ రెడ్డి అనే రైతు గేదెపై పిడుగు పడి చనిపోగా రూ.50,000 హరి ప్రసాద్ నగర్ లో కె శ్రీనివాసరెడ్డి అనే రైతు గేదెపై పిడుగు పడి చనిపోగా రూ.50,000 కొత్తపేటలో కటకం మహేశ్వరరావు అనే రైతు గేదెపై పిడుగు పడి చనిపోగా రూ.50,000లను చీరాల నియోజక వర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రభుత్వం తరపు నుండి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ కె.గోపీకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం, జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

- ప్రత్యేక పూజలు

చీరాల మండలం పాత చీరాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానాన్ని చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు.

- కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో ముప్పవరపు వీరయ్య చౌదరి సంస్మరణ సభలో చీరాల నియోజక వర్గ శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాల నియోజక వర్గ తెదేపా అధికార ప్రతినిధి ఎం మహేంద్ర నాథ్, యువనాయకులు ఎం గౌరీ అమర్ నాథ్ లు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కౌలు రైతు గుర్తింపు కార్డులపై గ్రామసభ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బాలాజీ గంగాధర్ అన్నారు. గురువారం ఆయన రాంబట్ల వారి పాలెం, కుంచలవారిపాలెం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలు వీరికి కూడా వర్తిస్తాయన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, విత్తనాలు తదితర సౌకర్యాలు పొందే అవకాశం ఉందన్నారు. గుర్తింపు కార్డు తీసుకోవలసిన రైతులు ఆయా గ్రామ వీఆర్వోలను, గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పులిగడ్డ ప్రియాంక గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

రూ.10.75 కోట్ల వ్యయంతో అక్విడెక్ట్ నిర్మాణం

విశాలాంధ్ర - రేపల్లె : నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలంతో పాటు వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు కాలువపై రూ.10.75 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అక్విడెక్ట్ నిర్మాణ పనులను టిడిపి నాయకులు. అనగాని శివ ప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ. వెంకట రత్నం గురువారం పరిశీలించారు.

పిడుగు పడి గొర్రెలు మృతి

విశాలాంధ్ర - కొల్లూరు : పిడుగు పడి జీవాలు మృతి చెందిన సంఘటన కొల్లూరు మండల పరిధిలోని అనంతవరంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. అనంతవరానికి చెందిన కారుమూరు వెంకట్రామయ్య గొర్రెల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతున్నాడు. గురువారం మధ్నహ్నం సమయంలో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు రావడంతో పంట పొలాలలో మేపేందుకు తోలుకెళ్లిన గొర్రెలను సమీపంలోని చింత చెట్టు వద్దకు తోలుకెళ్లాడు. అదే సమయంలో పక్కనే ఉన్న మరో చెట్టుకింద అతను నిల్చుని ఉండగా, గొర్రెలున్న చెట్టుపై పిడుగు పడటంతో 21 గొర్రెలు, మేకలు మృతి చెందాయి. జీవానధారమైన గొర్రెలు, మేకలు మృతితో సుమారు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లిందని పెంపకందారుడు వెంకట్రామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. పశువైద్యాధికారి రాజేంద్రప్రసాద్ సంఘటనా స్థలంలో మృతిచెందిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు.

పంట సాగు హక్కు పత్రంపై రైతలకు అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డు తీసుకోవాలని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ అన్నారు. గురువారం రేపల్లె మండలం బేతపూడి రైతు సేవ కేంద్రం పరిధిలో పంట సాగుదారుల హక్కు పత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ బాబు పాల్గొని మాట్లాడుతూ కౌలు రైతు కార్డుల వలన చేకూరే లాభాలు పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం, వ్యవసాయ రుణాలు ధాన్యం అమ్ముకోవడానికి ఉపయోగ పడుతుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం రెడ్ క్రాస్ కృషి

విశాలాంధ్ర - కర్లపాలెం : ఆపదలో ఉన్న వారికి రెడ్ క్రాస్ సొసైటీ సహాయం చేసే అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు.గురువారం రెడ్ క్రాస్ వ్యవస్థాపక దినోత్సవం కర్లపాలెం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీడు నాట్ చిత్రపటానికి పూల మాలవేసి రెడ్ క్రాస్ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ యుద్ధంలో క్షతగాత్రులకు, పకృతి వైపరీత్యాల వలన దెబ్బ తిన్న వారికి సహాయం చేయడమే రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ల పాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎం పరమానంద కుమార్, పి .ధనుంజయ్ రావు, బి రాజేష్, జి .వెంకటరెడ్డి. వి. బాబు పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలు... శునకం సజీవం

విశాలాంధ్ర - పర్చూరు : సైబీరి యన్ జాతి శునకానికి రక్త మార్పిడి చేయటం ద్వారా దానిని ప్రాణాపా యం నుంచి కాపాడిన కారంచేడు పశువైద్యాధి కారి డాక్టర్ భాగ్యరాజ్‌ను జంతుప్రేమి కులు అభి నందించారు. కారంచేడులో ఒక సైబీరియన్ హస్కీ జాతి శునకం తీవ్ర అస్వస్థతకు గురయ్యి అపస్మారక స్థితిలో కారంచేడు పశు వైద్యశాలకు సునకం యజమాని తీసుకొని వచ్చారు. వెంటనే స్పందించిన పశువైద్యాధికారి డాక్టర్ భాగ్యరాజ్ వైద్య పరీక్షలు చేసిన తర్వాత 2.5 శాతం హిమోగ్లోబిన్ రక్తం శాతం మాత్రమే కలిగి ఉండి, ప్రాణాంతక రక్తహీనత పాటు ఇ. కానిన్ ఇన్ఫెక్షన్ వల్ల పరిస్థితి సంభవించిందని గుర్తించి, పెట్ ఓనర్ కి పరిస్థితి వివరించి, వారి సహకారం తో చీరాలలోని ఒక ప్రైవేట్ పెట్ క్లినిక్ లో వేరే ఆరోగ్య వంతమైన లేబర్ రిట్రీవర్ జాతి శునకం నుండి రక్తాన్ని సేకరించి, జబ్బు పడిన సైబీరియన్ జాతి శునకానికి రక్త మార్పిడి చేయటం ద్వారా దానిని ప్రాణాపాయం నుంచి సత్వరమే రక్షించారు.

మాజీ సర్పంచ్ గురవయ్యను పరామర్శించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మానం గురవయ్యను కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన గురవయ్య విజయవాడలోని వైద్యశాలలో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగ్రామానికి తిరిగి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న దారపనేని గురువారం గురవయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిరియం సుబ్బరాయుడు, దారపనేని నరసింహారావు, మానం వెంగళరావు, బొడ్డు రవి, నాగం నాగరాజు తదితరులు మానం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్రపుల్లలచెరువు : చెరువు మండలంలో నేటి నుండి సచివాలయాలలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దా కె.వెంకటేశ్వరరావు తెలిపారు. తహసీల్దార్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖా రేషన్ కార్డుల సేవలను పునరుద్ధరించిందని. కొత్త రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డు విభజన, రేషన్ కార్డులో అడ్రస్ మార్పు కొరకు, రేషన్ కార్డులో సభ్యులను చేర్చడం, రేషన్ కార్డులో సభ్యులను తొలగించడం, రేషన్ కార్డును సరెండర్ చేయడం, రేషన్ కార్డు ఆధార్ సీడింగ్ సేవల కొరకు ఆయా గ్రామాల ప్రజలు సమీపంలోని సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైఎస్ జగన్‌ను కలసిన కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తాడేపల్లిలోని వైయస్సార్సీపి కేంద్ర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు, పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనను విశాఖపట్నం పార్లమెంటు పరిశీలకులుగా నియమించినందుకు జగన్మోహన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్లు కదిరి బాబురావు తెలిపారు.

వ్యాధుల పట్ల అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - తాళ్లూరు : సుఖ వ్యాధుల పట్ల అవగాహనతో ఉండాలని తూర్పుగంగవరం పీహెచ్సీ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. లక్కవరంలో గురువారం చైల్డ్ ఫండ్ సంస్థ లింక్ వర్కర్ స్కీము ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్, క్షయపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ హెచ్ఐవీ అంటు వ్యాధి కాదని వ్యాధి నిర్ధారణ అయినట్లతే తగిన మందులు క్రమం తప్పకుండా వాడాలని చెప్పారు. ఎల్ డబ్ల్యు సూపర్ వైజర్ భాస్కర్ మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తతో పాటు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సమీప పీహెచ్సీ లలో ప్రాథమిక నిర్ధారణ అనంతరం మందులు వాడుకోవాలని చెప్పారు. ఎల్ డబ్ల్యు సుబ్బారావు, స్థానిక నాయకులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-వెలిగండ్ల: మండలంలోని మోటుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్ల నిర్వహణలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పంచాయతీలో మూగజీవాల కోసం నిర్మించిన నీటి తొట్లను పరిశీలించారు. ఎండలు సమీపిస్తున్న తరుణంలో మూగజీవాలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ నీటి తొట్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

రక్తదానంలో ఆదర్శనీయుడు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్ రెడ్డి గత 13సంవత్సరాల నుండి రక్తదానం చేస్తూ రక్తదానంపై అవగాహన కల్పిస్తూ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తదానం చేపిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు. హైదరాబాద్ పట్టణం జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ నందు ఆ మహిళకు అత్యవసరముగా గుండె ఆపరేషన్ కొరకు రక్తం అవసరం కాగా మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి ని సంప్రదించిన పేషెంట్ కుటుంబ సభ్యులు వెంటనే స్పందించిన అశోక్ రెడ్డి 50వ సారి రక్తదానం చేసి పేషెంట్ ప్రాణాలు కాపాడటం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందిస్తున్నారు.

ఆస్టర్ రమేష్ ఆధ్వర్యంలో వాక్‌థాన్

విశాలాంధ్ర -ఒంగోలు : ఇంటర్నేషనల్ నర్సెస్ డేను పురస్కరించు కుని, నర్సుల అమూల్య సేవలను గుర్తించి వారికి కృతజ్ఞతలు చెప్పే ఉద్దేశంతో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఒంగోలు వాక్‌థాన్‌ను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ ఆవరణ నుండి ప్రారంభమైన ఈ వాక్‌థాన్ దాదాపు 5 కిలోమీటర్ల పాటు సాగింది. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నితిన్ నల్లూరి మరియు ఇతరులు జెండా ఊపి ప్రారంభించారు. ఆసుపత్రి నర్సులు మరియు సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో స్ఫూర్తిగా పాల్గొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సానుకూలంగా స్వీకరించి, రోగుల పరిరక్షణలో నర్సుల పాత్రను ప్రశంసించారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ, "నర్సింగ్ సిబ్బంది మద్దతు లేకుండా రోగుల ఆరోగ్య సంరక్షణ పూర్తిగా సాధ్యం కాదని" రోగుల శ్రేయస్సు కోసం నర్సులు తమ సేవలను మరింత అంకితంగా కొనసాగించాలని కోరుతూ నర్సింగ్ సిబ్బందికి తమ అభినందనలు తెలిపారు. అలాగే మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ వంశీ కృష్ణ మాట్లాడుతూ, రోజంతా అంకితభావంతో సేవలందిస్తున్న నర్సింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పీఏసీ సమావేశంలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర - ఒంగోలు : ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ కేసి వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షాసమావేశంలో కమిటీ సభ్యులు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన టీడీపీ శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - కనిగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతుల కార్యక్రమం గురువారం విజయంతంగా ముగిసింది. 2వ రోజు జరిగిన ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని శిక్షణ అందజేశారు. పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకొని రాజకీయ శిక్షణ అందజేశారు. ప్రజా సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధికి తెలుగ దేశం పార్టీ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా తెలుగు దేశం పార్టీ నిర్మాణం, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజా పోరాటాలు, విజన్ 2047, లీడర్ షిప్ అండ్ గుడ్ గవర్నెన్స్, సోషల్ మీడియా ప్రధాన్యతలు, తదితర అంశాలపై పార్టీ నాయకులకు శిక్షణ ఇచ్చారు. అలాగే పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకొని వెళ్లేలా ఈ రెండు రోజుల శిక్షణ తరగతులలో వివరించారు. నియోజకవర్గాల వారిగా నాయకుల అభిప్రాయాలు, సూచనలను తీసుకొని మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు అన్ని నియోజకవర్గాలకి నిర్వహించే విధంగా టీడీపీ ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొని శిక్షణ అందజేశారు.

డీఎస్సీ దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక బోధన

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్ : డీఎస్సీ వ్రాస్తున్న దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో క్రాస్ కోర్సు ప్రత్యేక పద్ధతులతో బోధనను విజయవాడలో నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు జి.అర్చన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థులు, దృష్టి, వినికిడి, అంగ వైకల్యం 40శాతం పైగా కలిగి, టెట్ పరీక్షల్లో పొందిన మార్కుల అధారంగా ఎంపిక ఉంటుందని చెప్పారు. ఈనెల 11 నుండి దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరిస్తామని చెప్పారు. శిక్షణ సమయంలో భోజన, వసతి ఉచి తంగా కల్పించబడునని, మెటీరియల్ కూడ ఉచితంగా అంద చేయనున్నట్లు తెలిపారు. ప్రకాశం, బాపట్ల జిల్లాలో డీఎస్సీని సన్నద్ధం అవుతున్న దివ్యాంగ విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సచివాలయంలో అందని డిజిటల్ సేవలు

- ఎనిమిది నెలలుగా కనిపించని డిజిటల్ అసిస్టెంట్
- కొత్త రేషన్ కార్డు దరఖాస్తులో ఇబ్బందులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్ల గ్రామ సచివాలయంలో గత ఎనిమిది నెలలుగా డిజిటల్ అసిస్టెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం తాజాగా కొత్త రేషన్ కార్డుల కొరకు రేషన్ కార్డులకు అనుమతించినప్పటికీ కొత్తవారిని చేర్పించుటకు అవకాశం కల్పించింది సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లేక అప్లికేషన్ ఎలా నమోదు చేసుకోవాలో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు అధికారులు స్పందించి సచివాలయముకు డిజిటల్ అసిస్టెంట్ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు లేనిపక్షంలో ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సేవలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజల ఓపోతున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి డిజిటల్ అసిస్టెంట్ను ఏర్పాటు చేసి వెలిగండ్ల ప్రజల అవస్థలను తీర్చాలని వాపోతున్నారు, ఈ క్రమంలో కొత్తగా వివాహం చేసుకున్న వారికి మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలని ప్రభుత్వం నిబంధన పెట్టడంతో గ్రామీణ ప్రాంతంలో వివాహం చేసుకున్న వారికి మ్యారేజ్ సర్టిఫికెట్ పొందేందుకు అవకాశం లేనందున ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాన్ని చూపించాలని ఆధార్ కార్డులో పెళ్లి కుమారుడి ఇంటిపేరు మారాలంటే దానికి కావలసిన నకలు కావాలి కదా అది ఎలా సాధ్యమవుతుందని ప్రజలు వాపోతున్నారు.

ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలు పోస్ట్ ఆఫీస్ మరియు పాస్ పోర్ట్ ఆఫీస్ ఆవరణంలో సీనియర్ పోస్ట్ మాస్టర్ బి శ్రీనివాస రావు సహకారంతో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు గురువారం నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంపు నందు సుమారు 120 మందికి షుగరు, బి పి, బి ఎం ఐ వైద్య పరీక్షలు నిర్వహించారు. స్క్రీనింగ్ క్యాంపు నందు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నవారికి ఏడు రోజుల కాల వ్యవధి కల ఉచిత ఓ పి, మరియు సి ఆర్ పి, పి పి బి ఎస్, టి ఎస్ హెచ్, ఆర్ ఏ ఫాక్టర్ వైద్య పరీక్షలు హాస్పిటల్ నందు ఉచితంగా చేయనున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్ మరియు డాక్టర్ అనపర్తి శ్రీనివాస్ తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం వలన ముందస్తు ఆరోగ్య సమస్యలు గుర్తించి సరియైన వైద్యం చేయించుకోవడానికి ఉపయో గకరం అవుతుందని ఉపాస్ హాస్పిటల్ వైద్య బృందం తెలియ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు నందు అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ పాల్గొన్నారు.

పుట్టపర్తి సాయిబాబా జయంతి ప్రభుత్వం నిర్వహణ సిగ్గుచేటు

భారత హేతువాద సంఘం విమర్శ

విశాలాంధ్ర -ఒంగోలు : పుట్టపర్తి సాయిబాబా జయంతిని ప్రభుత్వం నిర్వహించాలని నిర్ణయించటం సిగ్గుపడాల్సిన విషయమని ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య విమర్శించారు. ఒంగోలులోని సీపీఐ కార్యాలయం మల్లయ్య లింగం భవన్లో భారత హేతువాద సంఘం వారి ప్రెస్ మీట్ నిర్వహించారు. భారత హేతువాద సంఘం అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ సత్య సాయి శతజయంతిని ప్రభుత్వ దినోత్సవంగా జరపాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని సిగ్గుచేటు చర్యగా తెలియజేశారు. అలాగే నిత్యానంద, డేరా బాబా, ఆశారాం బాపు, కల్కి వంటి దొంగల దినోత్సవాలు కూడా జరుపుతారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఇటువంటి చర్యలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ (హెచ్) పరిధిలో రాజ్యాంగ విరుద్ధమైన చర్యలని ఆయన అన్నారు. చిన్న చిన్న మ్యాజిక్కులు నేర్చుకుని వాటిని తన మహత్యాలుగా చెప్పుకొని అంతర్జాతీయ అమాయక జనాన్ని మోసగిస్తూ వేల కోట్లకు పడగలెత్తి చివరికి ఏ జబ్బుతో చచ్చి పోయాడో కూడా చెప్పలేని జబ్బుతో చనిపోయిన సాయిబాబా పుట్టినరోజును జూన్ 22వ తేదీ ని ప్రభుత్వ దినంగా జరపాలనుకోవటం ప్రభుత్వం యొక్క దివాళా కోరుతనాన్ని తెలియజేస్తుంది అని వెంకటసుబ్బయ్య అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ హేతువాద సంఘం అధ్యక్షులు యం. కె. బేగ్, పూర్వ జిల్లా అధ్యక్షులు శిఖా చంద్రశేఖర్ బాబు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావు, పౌర సమాజం కన్వీనర్ గుమ్మళ్ళ నరసింహారావు, హేతువాద సంఘం సీనియర్ నాయకులు ఎస్సీ రంగారెడ్డి, ప్రభుదాస్, సుభాని, నజీర్ తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు.

పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర - అద్దంకి : పొరపాట్లకు తావు లేకుండా భూముల రీ సర్వే నిర్వహిం చాలని చీరాల ఆర్డీవో చంద్ర శేఖరనాయుడు సర్వే సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న భూముల రీసర్వే పై వీఆర్వోలు విలేజ్ సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డిఓ మాట్లాడుతూ ముందుగా సర్వేకి సంబంధించి రైతులకు నోటీసులు అందజేయాలన్నారు. సర్వే సమయంలో భూముల వద్ద రైతులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ భూములు దేవాదాయ శాఖ భూములను గుర్తించి నమోదు చేయాలన్నారు. నీటి పన్నులు రైతుల నుంచి వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీ చరణ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బారావు విఆర్వోలు విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర - పుల్లలచెరువు : ప్రభుత్వం తీగలేరు కాలువకు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. పుల్లలచెరువు మండలంలోని కుందంపల్లి గ్రామం లోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల ఉద్య మం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయం చేయాలంటే మన ప్రాంతంలో ప్రతిరోజు దినదిన గండంగా మారిం దని అన్నారు. నిమ్మ, బత్తాయి వగైరా పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. భూగర్భ జలా లు పడిపోయి వేయి అడుగులేసిన నీళ్లు పడటం లేదన్నారు. పంటను వదులుకోలేక ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు బోర్లు వేసిన నీళ్ల పడటం లేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీగ తీగలేరు ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సర్వే నిర్వహించారని, ఇప్పుడు ఇచ్చిన మాట నిల బెట్టుకోవాలని అన్నారు. యర్రగొండపాలెం ఇంచార్జి ఎరీక్షన్ బాబు తీగలపై సమస్యను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తీగలేరు కాలువ వస్తే ఈ ప్రాంతంలో రైతులతో పాటు తాగునీరు సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. పులచెరువు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని అన్నారు. కరువు కాటకాల నుండి విముక్తి చెందే విధంగా పాలకులు పనిచేయాలని అన్నారు. పోస్ట్ కార్డుల ఉద్యమంలో రైతులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని అన్నారు. తీగలేరు కాలువకు 2017లో సర్వే పూర్తి అయినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. యర్ర గొండపాలెం మండలంలోని వీరాయిపాలెం దగ్గర కాలువ ఆగిపోయిందన్నారు. రాజకీయాలకు, పార్టీ లకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి ఆధ్వర్యంలో తీగలేరు సాధించే వరకు అన్ని ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురు నాథం, కొర్లగుంట జానకి రఘు, టి సి హెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, పునగిరి నారాయణ, చర్లగల చలమయ్య, కొల్లిపాటి నారా యణ, డి శ్రీను, టి నాగ శేషులు, గంట ఆవులయ్య రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుందుర్రులో వరిగడ్డి వాము దగ్ధం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రమాదవశాత్తూ వరిగడ్డి వాముకు నిప్పంటుకుని కాలిపోయిన సంఘటన సంతమాగులూరు మండలం కుందుర్రు లో గురువారం చోటుచేసుకుంది. అద్దంకి అగ్నిమాపక శాఖ సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మిరియాల ఏడు కొండలు అనే రైతు పశుగ్రాసం కోసం నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డిని కొనుగోలు చేసి ఇంటి సమీపంలో వాములుగా నిల్వ చేసుకున్నారు. అదే రోజు మధ్యాహ్నం సమయంలో వరిగడ్డి నుంచి దట్ట మైన పొగలు రావడం అటుగా వెళ్తున్నవారు గమనించారు. వెంటనే అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. ఇరుగుపొరుగు వారు అక్కడికి వెళ్లి మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఈలోగా ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక వాహనం, జేసీబీ సాయంతో మంటలను పూర్తి స్థాయిలో అదుపు చేశారు. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగింది. నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డి అగ్గికి బుగ్గిపాలైందని బాధితుడు ఏడుకొండలు ఆవేద న వ్యక్తంచేశారు. సుమారు రూ.లక్ష మేర నష్టం వాటిల్లిందని వాపోయారు.

పంట సాగు హక్కు పత్రంపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కోమలి, సంగుపాలెం కోడూరు రైతు సేవా కేంద్రాల్లో పంట సాగు దారుల హక్కు పత్రాలపై అవగా హన కార్యక్రమాన్ని వ్యవ సాయ, రెవెన్యూ శాఖల సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిట్టలవానిపాలెం మండల తహ సిల్దార్ ఈ పత్రాల వలన చేకూరు లాభాలు పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం, వ్యవసాయ రుణాలు తదితర ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్, ఆర్ఐ శ్రీనివాసరావు, కోమలి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మినీ ఇండోర్ స్టేడియంను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని కొత్తపల్లె రోడ్డులో దూదేకుల సిద్దయ్య నూతనంగా ఏర్పాటు చేసిన మినీ ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలియచేశారు. మినీ స్టేడియం ప్రాంగణంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి క్రికెట్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేయూత

విశాలాంధ్ర-గిద్దలూరు : పాడిరైతుల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ అన్నారు. బుధవారం ఉదయం గిద్దలూరు మండలం, సంజీవరాయుని పేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల దాణా పం పిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు రాష్ట్రంలో రైతుల సంక్షేమా నికి కట్టుబడి ఉన్నారని, వేసవి కాలంలో పాల ఉత్పత్తులు తగ్గకూడదనే ఉద్దేశంతో, పాడి పశువులకు అవసరమైన దాణాను 50% సబ్సిడీతో పాడి రైతులకు ప్రభుత్వం అందచేయటం జరుగుతుందని, ప్రతి గ్రామంలో పాడి రైతులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. శ్రావణ్, ఏడీ యోగానంద్, ఏవో భాస్కర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాయబ్ రసూల్, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలదుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, నంది శ్రీను, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మండల నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

విశాలాంధ్ర - బేస్తవారిపేట : విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన స్థానిక అమ్మవారి శాల వీధిలో గురువారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అమ్మవారి శాల వీధికి చెందిన ఉప్పలపాటి చందు (20) తెల్లవారుజామున నీరు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి మోటార్ వైర్ పై కాలు వేయడంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు కలరు.

నేలబావిలో జారిపడి యువకుడి మృతి

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఓ యువకుడు పొలంలో నీరు పెట్టేందుకు నేలబావి ఒడ్డున ఉన్న మోటారుకు అనుసంధానంగా పైపును బిగించే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలుజారి బావిలోపడి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. అందిన సమాచారం ప్రకారం... ఏల్చూరుకు చెందిన కొండి వెంకట్రావు(40) రైత్వారీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారీ పొలం పనుల్లో భాగంగా మడులకు నీరు కట్టేందుకు వేకువజామున వెళ్లాడు. పొలం వెళ్లిన వెంకట్రావు, ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు పొలం వద్దకు వెళ్లి చూడగా... వెంక ట్రావు విగతజీవిగా నీళ్లపై కనిపించాడు. హుటాహుటిన బయటకు తీసుకువచ్చారు. వెంకట్రావు మృతదేహాన్ని చూసి.. తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు, బంధుమిత్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఎక్కడ కనిపించినా ఆప్యాయంగా పలకరించేవాడని, ఇలా అకాల మరణం చెందడం బాధాకరమని పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా ఆవేదన వ్యక్తంచేశారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే ఇంటి యజమానిని కోల్పోయిన మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సంఘటనతో ఏల్చూరులో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద ప్రజలకు వేసవి తాపం నుండి ఉపశమనం కలి గించడానికి దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం అభినం

దనీయమని రేపల్లె మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు తెలిపారు. భవిష్యత్తు లో కూడా ఇదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు పట్టణ ఆదర్శ వేదిక చేపట్టాలని కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి కిషోర్ బాబు, మోహన రావు, సభ్యులు కొడాలి అనందరావు జవహర్, సాంబశివరావు, ఇమా ముద్దీన్, ఖాద్రి, విజయ కుమార్, నాంచారయ్య పాల్గొన్నారు.

పరిమితులకు మించి వాహనాల్లో ఎక్కించుకుంటే కఠిన చర్యలు : డీఎస్పీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో డీఎస్పీ సాయి ఈశ్వర్ జస్వంత్ వాహనాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్, ఆటో డ్రైవర్లు పరిమితం మించి రైతు కూలీలు గాని, ప్రయాణికులు గాని వాహనంలో ఎక్కించుకున్నట్లయితే కఠిన చర్యలు తప్పవని, అలాగే 18 సంవత్సరాల నిండకుండా పిల్లలు వాహనాలు నడిపినట్ల యితే తగు చర్యలు తప్పవని, మద్యం తాగి వాహనాలు నడిపినట్లైతే, ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అనుక్ పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మంగారి ఆరాధనలు

విశాలాంధ్ర - కొనక నమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో శ్రీమద్వి రాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధనలు ఘనంగ నిర్వ హించారు. మండల కేంద్రమైన కొనకనమిట్ల మండలంలోని వాగు మడుగు గనివానిపాడు మునగపాడు పెదారికట్ల తదితర గ్రామాల్లో ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన కోలాటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

నిష్పక్షపాతంగా రీసర్వే జరగాలి

- ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

విశాలాంధ్ర - జెజపంగు లూరు : రీసర్వే నిష్పక్షపాతంగా షెడ్యూల్ ప్రకారం జరగాలని చీరా రెవెన్యూ డివిజన్ అధికారి టి.చంద్రశేఖర్‌నాయుడు తెలి పారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అధికారులతో జరిపిన సమీక్షలో రీసర్వే సూచ నలు చేసి రెవెన్యూ రికార్డులు పరిశీలించారు. నీటి పన్నులు రైతుల నుండి సకాలంలో సక్రమంగా వసూలు చేయాలని ఆదేశించారు.అదేవిదంగా రేషన్ కార్డుల సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారి సమస్యలను పరిష్కరించి వారికి సకాలంలో క్రొత్త రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని మండల అధికారులకు తెలిపారు. కార్యక్ర మంలో మండల తహసీల్దార్ పోపూరి సింగారావు, రీసర్వే డి టీ డి అర్జున్, మండల సర్వేయర్ సీహెచ్ సురేష్ బాబు, ఎమ్ ఆర్ ఐ టీ స్వేతా బాబు, రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - యద్దనపూడి : మార్టూరుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ సంస్థ యద్దనపూడి మండ లంలోని అనంతవరం గ్రామానికి చెందిన పోపూరి కృష్ణమూర్తి అనా రోగ్యంతో బాధపడుతుంటే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.12వేల ఆర్థిక చేయూత అందించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పఠాన్ ఖాదరవలి షేక్ భాషా (కేబుల్), ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పుట్టా అయ్యప్ప స్వామి, జాస్తి సాంబశివరావు,పాల చౌదరి, ఎం జనార్దన్ రావు, షేక్ హబీబా, బొల్లపల్లి పౌలు,షేక్ షరీఫా, రహీమా, కే హరి బాబు, బి బెన్ని బాబు స్థానిక అనంతవరం గ్రామ పెద్దలు పోపూరి భగవాన్, పోపూరి వెంకట రతయ్య, మండవ మాధవరావు, అంబటి రోశయ్య, మద్దు మాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో ఉపాధి

విశాలాంధ్ర - పర్చూరు : ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కుట్టు మిషన్‌లో శిక్షణ పొం దడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్థానిక యుపి స్కూల్లో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎంపీడీవో గురువారం సందర్శించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణకు పేర్లు నమోదు చేసుకున్న మహిళలు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని, హాజరు కాని వారి పేర్లను తొలగిస్తామని తెలిపారు. మూడు నెలల పాటు శిక్షణ ఇస్తున్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని ఆర్థిక స్వాలంబన పొందాలని కోరారు. అలాగే వాట్సఅప్ ద్వారా ప్రభుత్వం కలిగిస్తున్న మనమిత్ర సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జూని యర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ట్రైనర్ రాజ్యలక్ష్మి , మహిళలు పాల్గొన్నారు.

కార్డెన్ సెర్చ్ పేరుతో పోలీసుల అత్యుత్సాహం

- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ర్యాలీ
- ఎస్పీ, డీఆర్ఓకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర - ఒంగోలు : కార్డెన్ సెర్చ్ పేరుతో పోలీసులు సాక్షి దినపత్రిక సంపాదకుడు ఆర్.ధనంజయరెడ్డి ఇంటిలో తనిఖీలు చేసిన తీరు ను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్స్ ఖండించింది. ఆమేరకు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్ ఏపీడబ్ల్యూజే జిల్లా మాజీ అధ్యక్షులు మాధవరెడ్డి పేర్కొన్నారు గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీని డిఆర్ఓ ను కలిసి పాత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా అం బేద్కర్ భవనం నుండి కలెక్టర్ వరకు ర్యాలీ చేప ట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సురేష్ మాట్లాడుతూ ఎలాంటి నోటీసు ఇవ్వ కుండా విజయవాడలో సాక్షి సంపాద కుని ఇంటిలో పోలీసులు బలవం తంగా చొరబడి తని ఖీలు చేసిన ధోరణి దిగ్భ్రాం తి కలిగించిందని, పాత్రికే యులను భయపెట్ట డానికి మాత్రమే పోలీసులు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నట్లు తాము భావిస్తున్నామని అన్నా రు. దేశంలో ఇపక్కర పరి స్థితులు నెలకొని పాకిస్థాన్లోని ఉగ్రవాద శిబిరాలుపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తే దేశం మొత్తం హర్షిస్తూ అటువైపు చూస్తు న్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో ప్రజా స్వామ్యాన్ని పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఒక పత్రిక ఎడిటర్ను ఇంటికి వెళ్లి పోలీసు దౌర్జన్యం చేయ టానికి తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పత్రికా సంపాదకుని ఇంటిలో సోదాలు జరపాలని పోలీసులు భావించి ఉంటే ముందుగా నోటీసు ఇచ్చి ఉండాల్సిందని , పెద్ద సంఖ్యలో పోలీ సులు ఇంటిలో చొరబడిన అలజడికి సృష్టించటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రభుత్వ పెద్దలకు సాక్షి యాజమాన్యంపై ఉన్న రాజకీయ వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు సాక్షి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు భావించాల్సి వస్తున్నదని, ఇలాంటి ధోరణి భావ్యం కాదని, సాక్షి పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం, సంపాదకుని ఇంటిలో సోదాలు చేయడం పాత్రికే యులను భయభ్రాంతులకు గురి చేయడానికేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మాజీ జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి సాక్షి ఒంగోలు ఎడిషన్ బ్రాంచ్ మేనేజర్ మరియు ,ఎడిషన్ ఇన్చార్జి పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముండ్ల మూరు ఎస్సై కే కమలాకర్ పేర్కొన్నారు. మండలం లోని మారెళ్ళ గ్రామంలో గురువారం సాయంత్రం సైబర్ నేరాలు మరియు రోడ్డు భద్రత ప్రమాణాలు గ్రామ ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మీ మొబైల్‌లకు గుర్తు తెలియని ఫోన్లు చేస్తారని ఫోను తీసే ముందు నంబర్ చూసుకొని ఫోను తీయాలి అన్నారు. తెలిసి తెలియక ఫోన్ ఎత్తినట్లయితే మీ అకౌంట్ లో ఉన్న డబ్బులు క్షణాల్లో డబ్బులు వెళ్ళిపోతాయని తెలిపారు. మీకు లోన్ వస్తుంది ఆధార్ నెంబర్ చెప్పండి అని అడిగినప్పుడు చెప్పకుండా ఉండాల న్నారు. అలా చెప్పినట్లయితే మీ అకౌంట్లో డబ్బులు ఖాళీ అయిపోతాయని తెలిపారు. వాహనాలు నడిపే వారు హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయరాద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర రెడ్డి, కానిస్టేబుల్ మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని

విశాలాంధ్ర- పామూరు రూరల్ : సీఎస్ పురం తెలుగుదేశం శ్రీరామ్ వెంకట్రావు,ప్రమీల దంపతుల కుమారుడు నవీన్, అడపాల శ్రీనివాసరావు, ప్రసన్న రాణి దంపతుల కుమార్తె నాగజ్యోతిల వివాహ వేడుకలు పామూరు పట్టణంలోని పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాలులో వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, తూర్పు కట్టకిందపల్లి మాజీ సర్పంచ్ , నీటి సంఘం చైర్మన్ గురు స్వామి, ఉప్పు గళ్ళ సురేష్, నుచ్చు పొద టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరెకొండ హరిప్రసాద్, మోపాడు టిడిపి నాయకులు యర సింగ్ రాయుడు తదితరులు వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - తాళ్లూరు : స్థానిక ఎస్సీ కాలనీ వద్ద శ్రీ సరస్వతి విద్యాసంస్థల ఆధ్వర్యం లో చలివేంద్రంను ప్రారంభిం చారు. సంస్థ చైర్మన్ ఎవీ రమణా రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. టిడిపి నాయకుడు ఐ శ్రీనివాస రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపర్తి సుబ్బా రావు, ఎంఆర్ పీఎస్ బాధ్యుడు అనర్తి ఆదాం, బుజ్జి , బాల కోటయ్య, సత్య వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఘర్ పథకాన్ని వినియోగించుకోవాలి

- విద్యుత్ ఈఈ శ్రీనివాసులు

విశాలాంధ్ర - తాళ్లూరు : ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని వినియోగిం చుకోవాలని విద్యుత్ ఈఈ శ్రీనివాసులు కోరారు. తూర్పు గంగ వరంలో పథకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పథకం పొందు విధా నాన్ని , ప్రయోజనాలను వివరించారు. సబ్ ఇంజనీర్ ఇమ్మాయిల్ బాబు, ఎల్ఐ కాంతారావు , ఎల్ ఎం నారాయణ , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దామోదర్ సంజీవయ్య వర్ధంతి

విశాలాంధ్ర - కనిగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య వర్ధంతిని ప్రముఖ న్యాయవాది యరజాల బాల నారా యణ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వెనుక ఉన్న తన కార్యాలయం వద్ద సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కె ఎలీషా, బాల గురవయ్య, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురయ్య, సిపిఐ మండల కార్య దర్శి జిపి రామారావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పం దిటి మోహన్, మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజు, ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, మాలల ఐక్యవేదిక అధ్యక్షులు స్వర్ణ యానాది, పోస్ట్ కొండ య్య, పలుకూరి భాస్కర్, నోసిన రోశయ్య, జొన్నలగడ్డ ధర్మేంద్ర, పాల్గొన్నారు.

కేఎల్ యూనివర్సిటీలో ప్రారంభమైన ఇంజనీరింగ్ కౌన్సిలింగ్

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కౌన్సిలింగ్‌కు హాజరైె వివిధ బ్రాంచీలలో ప్రవేశాలను తీసుకున్నారు. కేఎల్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇంజనీరింగ్ ప్రవేశపరీక్షలో 3వ ర్యాంకు పొందిన అళ్ళ వెంకట సాయి అఖిల్‌కు, క్రీడల విభాగంలో జీగ్నేష్‌కు సీఎస్ఈ విభాగంలో 50 శాతం ఫీజు రాయితీతో యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖర రావు, కౌన్సిలింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ జగదీష్, కన్వీనర్ డాక్టర్ సుమన్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు అధికారికంగా ప్రవేశాలను విద్యార్థులకు అందించారు. ఉదయం నుంచి ప్రారంభమైన కౌన్సిలింగ్ లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కోటా కింద విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 11వ తేదీ ఆదివారం వరకు కౌన్సిలింగ్ జరుగుతు ందని, కేఎల్ ఇంజ నీరింగ్ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు పొందిన విద్యా ర్థులతో పాటు ఓపెన్ కేటగిరి కింద మెరిట్ విద్యార్థులు కౌన్సిలింగ్‌కు హాజరుకావచ్చని పేర్కొన్నారు. జేఈఈలో అత్యుత్తమ పర్సంటైల్ పొందిన విద్యార్థులకు కూడా మెరిట్ స్కాలర్‌షిప్స్ ద్వారా అడ్మిషన్స్ పొందవచ్చని చెప్పారు.

తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించారు

– న్యాయం చేయాలని బాధితుడి వినతి

విశాలాంధ్ర-మంగళగిరి : తమ పేరుపై ఉన్న పొలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించడమే కాకుండా అదేమని అడిగితే దాడులకు దిగుతున్నారని నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ఏటూరు గ్రామానికి చెందిన పలువురు వాపోయారు. ఈ మేరకు వారు గురువారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరణం శ్రీనివాస్ అనే వ్యక్తి మాట్లాడుతూ తన తండ్రి చిన్నయ్యకు 231 సర్వే నంబర్‌లో సుమారు ఎకరం ఎనభైన్నర సెంట్లు, సర్వే నెంబర్ 230/2లో ఎకరం 40 సెంట్లు పొలం ఉందన్నారు. సదరు ఆస్తి తన తండ్రి మరణానంతరం తనకు సంక్రమించిందని తెలిపారు. సదరు పొలాన్ని అదే ప్రాంతానికి చెందిన పలువురు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించారని ఆరోపించారు. తమ పొలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేశామని అయినా పట్టించుకోవడంలేదని తమకు న్యాయం చేయాలని కోరారు. విచారించి తమ సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటు న్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లు చొరవచూపి తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కరణం భారతి, నవనీతం వరి మహేష్ ఉన్నారు.

నిత్య చైతన్య దీప్తి 'డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య'

– రీజియన్ హెడ్ జవహర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వాతంత్ర సమరయోధునిగా, గాంధీజీ అనుంగు శిష్యునిగా, స్వాతంత్రానికి పూర్వమే ఆంధ్ర బ్యాంక్‌తో పాటు అనేక ఆర్థిక, భీమా సంస్థలను స్థాపించి తెలుగువారి కీర్తిని దశదిశల చాటిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య బ్యాంకు ఉద్యోగులతో పాటు తెలుగు వారందరికీ చిరస్మరణీ యులని యూనియన్ బ్యాంక్ రీజియన్ హెడ్ జవహర్ అన్నారు. ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ గుంటూరు, నరసరావుపేట రీజియన్స్ ఆధ్వర్యంలో స్థానిక హిందూ కాలేజీ యూనియన్ బ్యాంక్ వద్ద డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. రీజియన్ హెడ్ జవహర్‌తో పాటు ఆంధ్ర, యూనియన్ బ్యాంక్ విశ్రాంత అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన ఆంధ్రబ్యాంక్ రిటైరీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రీజియన్ హెడ్ జవహర్ మాట్లాడుతూ డాక్టర్ భోగ రాజు స్ఫూర్తితో రిటైరీస్, మహిళలు, విద్యార్థుల కోసం కొత్త పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కె.హరిబాబు మాట్లాడుతూ గుంటూరు రీజియన్ రిటైరీస్ సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం అసోసియేషన్ అహర్నిశలు కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏబీ ఆర్ఈఏ వైస్ ప్రెసిడెంట్ ఎన్.గణేష్, డిప్యూటీ జన రల్ సెక్రటరీ వై.కోటేశ్వరరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ వై.హను మంత రావు, ఎంవీ నిరంజన్ కుమార్, ఆర్.సుబ్బారావు, శివాజీ, సావనీర్ కమిటీ జీడీవీ ప్రసన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నారాయణపురం కార్యదర్శిగా ప్రత్తిపాటి

విశాలాంధ్ర-దాచేపల్లి: సీపీఐ నారాయణ పురం కార్య దర్శిగా ప్రత్తిపాటి వెంకట నాగరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో శాఖ సభ్యుల సమావేశం నిర్వహించారు. అందులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే కార్యవర్గ సభ్యులుగా బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, వేమల వెంకటరెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, బుర్రి ఝాన్సీ తదితరులు నియమితులయ్యారు.

సీపీఐ రోశయ్య కాలనీ కమిటీ కార్యదర్శిగా రేపూరి

విశాలాంధ్ర-దాచేపల్లి: ప్రత్తిపాటి రోశయ్య కాలనీ దాచేపల్లి విభాగం సీపీఐ కమిటీ కార్యదర్శిగా రేపూరి రామయ్య ఎంపికయ్యారు. ఈమేరకు గురువారం ఈశాఖ సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగానే సహాయ కార్యదర్శిగా నేరెళ్ళ కొండలు, కోశాధికారిగా షేక్ మహబూబ్ జానీ, కార్యవర్గ సభ్యులుగా బత్తుల నాసరయ్య, బాణావతు సైదానాయక్, షేక్ సుభానీ, ఈసూబేగ్, ఇందిర, అంజలిలను ఎన్నుకున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 57వ డివిజన్ బసవతారక రామ నగర్‌లో 39.80లక్షల రూపాయలతో, 54వ డివిజన్ రాజేశ్వర రావు కాలనిలో 31.70 లక్షల రూపాయలతో, 50వ డివిజన్లోని మల్లిఖార్జునపేట 2వ లైన్ నందు 19.50 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు మరియు డ్రైన్లు నిర్మించుటకు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నజీర్ అహ్మద్‌తో కలిసి గురువారం మేయర్ కోవెలమూడి రవీంద్ర శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యుటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు పఠాన్ నూర్జహాన్, మల్లవరపు రమ్య, ఈరంటి వరప్రసాద్, నగరపాలకసంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మండలాలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక టీడీపీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. మంగళగిరి పట్టణంలోని 22వ వార్డుకు చెందిన గోలి అరుణకు రూ.2,54,441 సూర్యనారాయణ నగర్‌కు చెందిన ఆదిమల్ల చిట్టెమ్మకు రూ.81 వేలు, మంగళగిరి మండలం నవులూరు గ్రామానికి చెందిన చదలవాడ లక్ష్మీ సుధాకు రూ.1.50 లక్షలు, క్రాప కోటేశ్వరావుకు రూ.1,30 లక్షలు విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతు అనారోగ్యంతో బాధ పడుతున్న వాళ్లకి సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి విడుదల చేయడంతో ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, 22వవార్డు అధ్యక్షులు కాసిన కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్ర కోటేశ్వరావు, కాకాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

11న గుంటూరులో అమిగోస్ మ్యూజికల్ కన్సర్ట్ 5వ సంగీత విభావరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అమిగోస్ మ్యూజికల్ కన్సర్ట్ 5వ సంగీత విభావరి ఈ నెల 11వ తేదిన గుంటూరులో నిర్వహిస్తున్నట్లు అమిగోస్ మ్యూజికల్ కన్సర్ట్ చైర్మన్ పి.రవీంద్రబాబు తెలియజేశారు. గుంటూరు రెవెన్యూ కళ్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంగీత విభావరి వివరాలు ఆయన వెల్లడించారు. రెవెన్యూ కళ్యాణ మండపంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక నుంచి ప్రత్యేక గాయని గాయకులు గాన గంధర్వుడు పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యంను స్మరించుకుంటూ మధుర గీతాలను ఆలపిస్తారని తెలిపారు. గాయని గాయకులను ప్రోత్సహించడం కోసం వివిధ రాష్ట్రాలలో జిల్లాల వారీగా ప్రదర్శనలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే మూడు రాష్ట్రాలలో నాలుగు అతి పెద్ద ప్రదర్శనలు నిర్వహించామని వివరించారు. విద్య, వైద్య రంగంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేస్తూ సమాజ శ్రేయస్సుకు అమిగోస్ దోహదపడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో అమిగోస్ ట్రెజరర్ బి.పృధ్వి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో విబియస్ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణం లోని వివిధ సంఘాలకి చెందిన, గ్రామీణ చర్చస్ నుండి సండే స్కూల్ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో విబిఎస్ తరగతులకి హాజరైయ్యారు. సండే స్కూల్ విద్యార్థులకు విరామ బైబిల్ పాఠశాలలో ఆత్మీయ దేవుని మాటలు, పాటలు, స్కిట్స్ పప్పెట్ షోస్ నేర్పించుటకు హైదరాబాద్ నుండి పందుల ఏమిలి గ్రేస్ హాజరైయ్యారు. కార్యక్రమంలో అధ్యక్షులు సీహెచ్ రామయ్య, సెక్రటరీ జి. ఆశీవందనం, ట్రెజరర్ పి. సునీల్ కుమార్, వైస్ సెక్రటరీ కె. వినోద్ కుమార్, పాస్టరమ్మా మేరీ షారోన్, సండే స్కూల్ సూపరిండెంట్ మేరీ రత్నం, టీచర్స్, స్త్రీల కమిటీ ప్రెసిడెంట్ వై సునీత, సెక్రటరీ కె. ఆశలత జీవన్, వైస్ సెక్రటరీ మ్ విజయ,స్త్రీల కమిటీ వారు,సంఘా పెద్దలు, సంఘాస్తులు, పాల్గొన్నారు.

ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం కమిటీ నియామకం

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు ఆధ్వర్యంలో గురువారం తాడేపల్లి పట్టణ ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం కమిటీ నియా మకం జరిగింది. అధ్యక్షులుగా పులేపు భాస్కరరావు, యూత్ అధ్యక్షుడిగా నక్క నవీన్‌రాజా, యూత్ సెక్రటరీగా పూడి రమణ, ట్రెజరర్‌గా తాడి కొండనాగేశ్వరరావు, యూత్ ప్రచార కార్యదర్శిగా అడపానరేష్, యూత్ జాయింట్ సెక్రెటరీగా అల్లుసాయి చక్రపాణి, జాయింట్ ప్రచార కార్యదర్శిగా కేసురెడ్డి మురళీకృష్ణ, జాయింట్ సెక్రెటరీగా గాజుల వీర కృష్ణ, తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులుగా పలివేటి రమేష్ కుమార్, కార్యదర్శిగా కొత్తూరు వెంకట మోహన్‌రావు, యూత్ జాయింట్ సెక్రెటరీగా వీరిశెట్టి వెంకటేశ్వరరావులను తాడేపల్లి పట్టణ ప్రజా కాపునాడు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో తోట కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

వడ్రాణం హరిబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన నిమ్మల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇటీవల గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా నియమితులైన వడ్రాణం హరిబాబు నాయుడుని గోరంట్లలోని వారి నివాసం నందు 18వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్రాణం హరిబాబు నాయుడుని కార్పొరేటర్ నిమ్మల వెంకట రమణ పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం శాలువాతో ఘనంగా సత్కరించారు. వెంకట రమణ మాట్లాడుతూ సహకర మార్కెటింగ్ వ్యవస్థను వడ్రాణం హరిబాబు మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. వడ్రాణం హరిబాబు నాయుడును కలిసిన వారిలో జనసేన నాయకులు యర్రగోపుల జయదీప్, పవన్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వ్యవసాయ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎంపిక చేసుకుని కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఎంతోమందికి ఉజ్వల భవిష్యత్తు ఇచ్చి సాంకేతిక వ్యవసాయంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగా కళాశాలకు ఉందన్నారు. గొప్ప వ్యవసాయ నిపుణులను మన రాష్ట్రానికి కళాశాల అందించిందన్నారు. హైదరాబాద్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ తార సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను పెంపొందించాలని పేర్కొన్నారు. కళాశాల డీన్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాసరావు, వ్యవసాయ విద్యారంగంలో నూతన అవకాశాలను విధ్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసూన రాణి బోధన, పరిశోధన విస్తరణలో గత సంవత్సరం కళాశాల సాధించిన పురోగతి వార్షిక నివేదికను అందజేశారు. గత నెలలో జరిగిన సాహిత్య, క్రీడా సాంస్కృతిక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అకడమిక్ మెరిట్ ఆధారంగా ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు అవార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పీ.జీ. స్టడీస్ డీన్ డాక్టర్ ఏ.వి.రమణ, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కథలు, కథనాలపై మక్కువ చూపాలి

విశాలాంధ్ర - సంతమాగులూరు : కథలు, కథనాలను చదవడం అలవరచుకోవాలని తద్వారా భాషపై పట్టు సాధించవచ్చని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 10వ రోజు కొనసాగింది. 21 మంది బాలబాలికలు హాజరయ్యారు. వారితో దినపత్రికలు, కథల పుస్తకాలను పఠనం చేయించారు. అనంతరం కాసేపు ఆటవిడుపుగా క్యారం బోర్డు, చెస్ పోటీలు నిర్వహించారు.

తెల్లవారి పాలిట సింహస్వప్నం మన్యం వీరుడు అల్లూరిసీతారామరాజు

విశాలాంధ్ర - గిద్దలూరు : అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డివారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారి పాలిట సింహాసనమై స్వాతంత్ర పోరాటంలో ఊపిరిలూదిన గొప్ప పోరాట యోధుడు సీతారాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడిటర్ ఇంట్లో సోదాలు.. హేయమైన చర్య

విశాలాంధ్ర - బాపట్ల : పత్రికా సంస్థల ఎడిటర్ ఇళ్లపై ఎలాంటి సమాచారం లేకుండా, కనీసం నోటీసులు జారీ చేయకుండా దాడులు చేయటం హేయమైన చర్యని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి కాగిత ప్రశాంత్‌రాజు తెలిపారు. గురువారం సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి నివాసం ఉంటున్న విజయవాడలోని అపార్టుమెంట్లోకి పోలీసులు వెళ్ళి తనిఖీల పేరుతో భయభ్రాంతులకు గురిచేసేలా ప్రవర్తించిన తీరుకు నిరసనగా బాపట్లలోని జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి సీతారత్నంకు వినతి పత్రం అందజేశారు. కాగిత ప్రశాంత్ రాజు మాట్లాడుతూ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించడం హేయమైన చర్య అన్నారు. కనీసం సెర్చ్ వారెంట్ అడిగిన చూపకుండా దురుసుగా ప్రవర్తించడం పత్రికా స్వేచ్ఛను అరించడమే. అవుతుందన్నారు. పత్రికా ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్ ధనుంజయరెడ్డి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు, సమాజంలో పరువు ప్రతిష్టలకు విఘాతం కలిగే రీతిలో వ్యవహరించడం సరికాదన్నారు. అవినీతి అక్రమాలను వెలికి తీయ డంతోపాటు, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే ప్రక్రియలో భాగస్వాములవుతున్న పత్రికారంగంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా భావిస్తున్నామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాపట్ల జర్నలిస్ట్ సంఘాల నాయకులు వేజెండ్ల శ్రీనివాసరావు, మురికిపూడి అంజయ్య, అంగిరేకుల కోటేశ్వర రావు, రాఘవేంద్రరావు, వరిశా వెంకట్, సృజ న్వాల్, శీలం సాగర్, మార్పు ఆనంద్, అదే రవితేజ, కె రవిరాజేష్ పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - పిసిపల్లి : భూసార పరీక్షలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు అన్నారు. మండలంలోని పీసీపల్లి గ్రామంలో బుధవారం రైతులతో భూసారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడంతోపాటు నేల యొక్క ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలియజేశారు. నెలలో ఏఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవాలంటే భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. నేల యొక్క ఆమ్లక్షార గుణాలను సూక్ష్మ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చని అనుగుణంగా ఎరువులు వాడినట్లయితే నేల యొక్క సారవంతాన్ని కాపాడుకోవడంతోపాటు అధిక దిగుబడును పొందవచ్చునన్నారు పొలంలో పది నుండి 12 చోట్ల మట్టిని సేకరించాలని పారా లేదా పలుకులు ఉపయోగించి వీ ఆకారంలో 6 అంగుళాలు గుంత తీసి పైనుండి కింద వరకు ఒకే మందంలో పాలచన పొర వచ్చే విధంగా మట్టిని స్వీకరించాలని తెలియజేశారు. ఈ మట్టి శాంపిల్స్ ఒంగోలు భూసార పరీక్ష కేంద్రానికి పంపించి త ద్వారా వచ్చే ఫలితాలను బట్టి ఏమోతాదులో ఎంతో అంత ఎరువులు వేసుకోవాలని రైతులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకుడు మనోహర్ రైతులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించటమే లక్ష్యం

విశాలాంధ్ర - గిద్దలూరు : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైస్ కార్డు సేవలను ప్రారంభించగా, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు మండలం, సంజీవరాయునిపేట గ్రామ సచివాలయంలో ఏపీ ఆన్లైన్ పోర్టల్‌లో రైస్ కార్డు సేవలకు సంబంధించిన వెబ్ సైట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా అర్హులైన పేదలకు రైస్ కార్డులు అందచేయటంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారన్నారు. రాష్ట్రంలోని అర్హులైన పేదలకు సంక్షేమం అందించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రైస్ కార్డు సేవలను నేడు ప్రారంభించడం జరిగిందని, ఈ సేవల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చునని, రేషన్ కార్డులో కొత్త సభ్యుడిని చేర్చుకోవచ్చునని, రేషన్ కార్డులోని సభ్యులను విభజన చేసుకోవచ్చునని, రేషన్ కార్డులో సభ్యులను తొలగించుకోవచ్చునని, చిరునామా మార్పు, ఆధార్ సీడింగ్ వంటి సేవలను ప్రారంభించటం జరిగిందని, ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఆరేటి, దేవరకొండలకు ప్రత్యేక ఆహ్వానం

విశాలాంధ్ర- పొన్నూరు : ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ సిఈవో, కళారత్న డా.కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో ఈ నెల 10, 11 తేదీలలో ఏలూరులో ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు జరగనున్నట్లు శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రపంచ తెలుగు సాహిత్య సబరాలకు పొన్నూరుకు చెందిన ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆరేటి రామారావు, గుంటూరు జిల్లా కార్యదర్శి గేయ రచయిత దేవర కొండ శ్రీనివాసరావులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్టు విలేకరుల సమావేశంలో ఆరేటి రామారావు తెలిపారు. తెలుగు భాష, సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ, కవులను రచయితలను కళాకారులను ప్రోత్సాహిస్తూ నిరవధికంగా 48 గంటల వరల్డ్ రికార్డు ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్, రిటైర్డ్ డిఈఓ (గిరిజన సంక్షేమ శాఖ) డా.టి.పార్థసారథి ఆధ్వర్యంలో, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం, జాతీయ కమిటీ పర్యవేక్షణలో ఏలూరులో మే నెల 10, 11 తేదీలలో మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మంటపం నందు జరు గునున్న వన్నారు. 48 గంటల పాటు నిరవధికంగా జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు మరో వరల్డ్ రికార్డు సృష్టించి అనేక వరల్డ్ రికార్డులలో స్థానం సంపాదించ బోతున్నామన్నారు. ఈ అవకాశాన్ని కవులు, రచ యితలు కళాకారులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా అమ్మవారి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - చీమకుర్తి : చీమకుర్తి హరిహర క్షేత్రంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ పార్వతీ సమేత నగరేశ్వర స్వామి ఆలయం నుండి 102 కలశాలతో శిద్దా లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు ఊరేగింపుతో శ్రీ హరి హర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి అమ్మవారి సామూ హిక అభిషేకాలు నిర్వహించారు. చీమకుర్తి ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ హరి హర క్షేత్రం నుండి అమ్మవారి నగరోత్సవాన్ని చీమకుర్తి పుర వీధుల్లో ఊరేగించడం జరిగింది. శిద్దా వెంకటేశ్వరరావు శిద్దా వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు వాహన సౌకర్యం అన్న సంతర్పణ అందజేశారు.

వేడుకగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలోని చినమనగుండం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి, పోలేరమ్మ తల్లి ఆలయనూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా బుధవారం స్వామివారి గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. వాస్తు సిద్ధాంతి ప్రతిష్ఠాచార్యులు పండిత దైవాజ్ఞ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని గ్రామ పురవీధుల్లో మేళతాళాలు మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. గురువారం ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.